

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,28 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## 'కొల్లేరు' సమస్యలు మానవీయ కోణంతో

# పరిష్కరించాలి

**– జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల సారథ్యంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు, అధికారుల సమావేశం**



**అమరావతి/ఏలూరు,ఉమ్మడిప.గో.జిల్లాసూర్య బ్యూరో :** కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఏలూరు జిల్లా ఇంచార్జ్ శాఖా మంత్రి నాదెండ్లమనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు,అటవీ,రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్మంత్రి ఛాంబర్లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారధి,ఎమ్మెల్యేలు తమ సమస్యలుతెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగునీరు, రహదారులు,తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డు పడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదనిమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని ప్రజలపై మానవీయ కోణంతో పరిశీలించాలని సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికారిక కమిటీ దృష్టికి తీసుకువెళ్లి కోరడంజరిగిందన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూముల సరిహద్దులకు సంబందించిన సమస్యలపై వెంటనే చర్యలు

- తరువాయి 2లో..

## గిరిజన గ్రామాల అభివృద్ధికి

# ఆదికర్మయోగి గొప్పవరం

**– జాబితా తయారీలో పొరపాటు చేస్తే అధికారులే బాధ్యులు**
**– జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**





**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్ :** గిరిజన గ్రామాల అభివృద్ధికి ఆదికర్మయోగి అభియాన్ గొప్పవరంఅని, ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన త్రాగు నీరు, రహదారులు,డ్రైనేజి, విద్యుత్, వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధిపనులు చేపడతారని, గ్రామ విజన్ ప్రణాళికను పూర్తి స్థాయిలో పరిశీలించి, ప్రజలతో చర్చించి రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులు ఏదైనా పొరపాటు చేస్తేవారే బాధ్యులు ఆవుతారని జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. మండలంలోని రాజానగరం గ్రామంలో ఆదిసేవా కేంద్రంలో శనివారం ఆది కర్మయోగి అభియాన్ విలేజీ విజన్ మ్యాప్, విలేజ్ యాక్షన్ ప్లాన్పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆది కర్మ యోగి పథకం జిల్లాలో తొమ్మిది గిరిజన మండలాలుబుట్టాయగూడెం,ఏలేరుపాడు, పోలవరం, జీలుగుమిల్లి, కుక్కునూరు, టి.నరసాపురం,చాట్రాయి, నూజివీడు, చింతలపూడి, మొత్తం 46గ్రామాలు ఉన్నాయని తెలిపారు.ఏలూరు జిల్లాలోని గిరిజన ప్రాంతాలలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, రహదారులు,

- తరువాయి 2లో..

## ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా

# డాక్టర్ కోనా



**తాడేపల్లిగూడెం/హైదరాబాద్,మేజర్న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కోనా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాన్ని శనివారం హైదరాబాదులో ఐవిఎఫ్ నేషనల్ సలహాదారులు సీనియర్ నాయకులు గంజిరాజమౌళిగుప్తా,జాతీయ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాద్వారా కోనా శ్రీనివాస్ అందుకొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోనా శ్రీనివాస్ ఐవిఎఫ్ నేషనల్ చైర్మన్ అశోక్ అగర్వాల్కి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టీజి భరత్కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

- తరువాయి 2లో..

## మూడవ పొగాకు వేలం

# కేంద్రం ఏర్పాటుకు చర్యలు

**- జీలుగుమిల్లి ప్రాంతంలో నేవీ డిపో వలన ఉద్యోగావకాశాలు**
**- ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**





**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** పొగాకు రైతుల ఇబ్బందులను తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి గట్టిగా ప్రయత్నించటం వల్ల అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం అనుమతించిందని ఎంపీ పుట్టా మహేష్కుమార్ తెలిపారు. జంగారెడ్డి గూడెంలోని టుబాకోబోర్డు పొగాకు వేలం కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. పొగాకు అమ్మకాలు ఏ విధంగా జరుగుతున్నది పరిశీలించారు. అనంతరం టుబోకో బోర్డు వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షులు పరిమిరాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ పుట్టామహేష్ కుమార్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్వల్ప పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం ప్రభుత్వం అనుమతించటం వల్ల ఏలూరు జిల్లాలో వర్జీనియ పొగాకును రైతులకు దాదాపు రూ.74 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. దీనికి తోడు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో పొగాకు కేజీ రూ.430ధర పలకడంతో

- తరువాయి 2లో..

## రూ.35 లక్షలు విలువైన

# 207 సెల్ఫోన్లు స్వాధీనం

**– ఒకరి అరెస్టు :**
**జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి వెల్లడి**



**భీమవరం,మేజర్న్యూస్:** భీమవరం పట్టణంలోని జంక్షన్ రైల్వేస్టేషన్ పార్కింగ్ ఏరియాలో పోలీసులు ఓభారీ దొంగతనం కేసును ఛేదించారు. శనివారం మధ్యాహ్నం 12గంటలకుపోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేసినప్పుడు,అతని వద్ద రెండు థర్మాకోల్బాక్స్లలో207 స్మార్ట్ఫోన్లు లభించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరెస్టయిన ముద్దాయి మేకల కిశోర్ అనే యువకుడు ఆకివీడు గ్రామానికి చెందినవాడని తెలిపారు. అతని వద్ద నుండి సుమారు రూ.35 లక్షల విలువ చేసే

- తరువాయి 2లో..

# చిట్టవరంలో వైద్య సిబ్బందికి సత్కారం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని చిట్టవరం గ్రామంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎస్టీ రేట్లు తగ్గించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకంచేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు ముప్వల దిలీప్,జిల్లా కార్యదర్శి రైల్వే బోర్డు సభ్యులు నడిపూడి పెద్దిరాజు,మండల ప్రధాన కార్యదర్శి బాలం వెంకటేశ్వర్లు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొప్పర్తి వెంకట్, నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ సతీష్, మండల కార్యదర్శి సినిమల్లె త్రిమూర్తులు,మండల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఇ బ్బా విజయ్ కృష్ణ,ఓవిసి అధ్యక్షులు ఎర్రం శెట్టి నరసింహారావు,కిసాన్ మోర్చా మెర్రిగుమ్మల భాస్కరరావు నారాయణ,బ్యాంక్ డైరెక్టర్ తిరుమల సత్యనారాయణ,బ్యాంక్ డైరెక్టర్ కన్నయ్య,రాంబాబు, సత్యనారాయణ,ఎం పెంటయ్య, కాశి, సుబ్బరాజు,పెనిమిచ్చి వెంకటేశులు, పెద్దిరాజు,బుల్లి సత్యం, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యశాఖ సిబ్బంది సత్కరించారు.

## రెడ్ స్టార్ ఆధ్వర్యంలో ఫాసిస్ట్ వ్యతిరేక రాష్ట్ర సదస్సు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో ఫాసిస్ట్ వ్యతిరేక రాష్ట్ర సదస్సు జిల్లా కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. సదస్సులో ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎలికే రాజేంద్రప్రసాద్, సుప్రీంకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నా రాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్ మాట్లాడుతూ పాలకవర్గాలు దేశంలో ఉద్యమాలను,ఉద్యమించే వారిని అణిచివేస్తున్నా కార్పొరేట్లకు మేలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ సభలో డాక్టర్ అలుగు ఆనంద్ శేఖర్ ,రాష్ట్ర నాయకులు అలుపుర వెంకటేశ్వరరావు,మాదేపల్లి వెంకటరత్నం, తదితరులు మాట్లాడారు.

## ఉద్యోగం, వ్యాపారంపై విద్యార్థినిలకు అవగాహన




**ఏలూరు,మేజర్న్యూస్:** స్థానిక సెయింట్ మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించిన నాలెడ్జ్ ఎక్స్టెన్షన్ ప్రోగ్రాంలో న్యూట్రిషన్ విభాగాధిపతి జ్యోతి కుమారి ప్రసంగించారు.

కళాశాలలోని బీబీఏ విద్యార్థినులు అధ్యాపకురాలు హెబ్సిబా మార్గదర్శకత్వంలో విద్యాభ్యాస అనంతరం విద్యార్థులు ఎన్నుకునే 2 మార్గాలు ఉద్యోగం లేదా వ్యాపారంలోని సవాళ్లను గురించి చర్చించారు. విద్యార్థినులు లఘు నాటిక,నృత్య ప్రదర్శనల ద్వారా వాస్తవ ప్రపంచ స్థితిగతులను అభినయించారు. బీసీఏ విద్యార్థినులు అధ్యాపకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలోతమ ప్రదర్శనలో సెల్ ఫోన్ వాడకానికి ముందు తరవాత ప్రపంచాన్ని , విద్యార్థి జీవితాన్ని, సమాజ పరిస్థితులను నృత్య నాటిక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థి జీవితంలో సెల్ఫోన్ వాడకం వల్ల కలిగే లాభనష్టాలను గురించి వినోద భరితంగా తెలియజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీలరాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల,ఇతర అధ్యాపకులు అభినందించారు.

## గాయత్రీ దేవిగా విశ్వ దుర్గేశ్వరి మాత



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెం 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి ఆలయం నందు ఆరవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా పూజలు అందుకున్నారు. 32వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ వారి కమిటీ నేతృత్వంలో నవదుర్గలకు పాన్పు సేవ చేశారు.

పార్థివలింగానికి అభిషేకాలు, కుంకుమార్చనలు, లలితా హెూమం, జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:**లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బగ్గేశ్వరం సచివాలయం వద్ద స్వస్థనారి స్వశస్థ పరివార్ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోతాళ్ల మూర్తి బాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ,శక్తివంతమైన కుటుంబంగా ఉండాలంటే ప్రతి మహిళ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. శివదేవుని చిక్కాల సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిసిసిబి సొసైటీ చైర్మన్ వడ్డే సోమశేఖర్ పాల్గొని వైద్యారోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు వలన ప్రతి మహిళకు ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. బగ్గేశ్వరం క్యాంపు నందు115 మందికి. శివదేమంచిక్కాల క్యాంపు నందు 102 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్కాల గ్రామ పెద్దలు కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ వడ్డే సోమశేఖర్. ఈదర సత్యనారాయణ. మేడపాటి రమేష్.మాచవరపు గణేష్. పపొప్పుల శ్రీనివాసరావు. బగ్గేశ్వరం గ్రామ పెద్దలు కాసా కోటి వీరభద్రరావుదొంగ గణపతి. నిల్లా భద్రం. కోటి స్వామి బొక్క వీరభద్రుడు పెచ్చెట్టి నాని సెక్రటరీలు సునీతా దేవి. సుధారాణి. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్ జి. ఉదయ్ చందర్. ఎస్.కె అమలేశ్వర రావు,సుజిత. శ్రావణి. సుశీల. లావణ్య. విమల,సచివాలయం సిబ్బంది. ఎంఎల్హెచ్పిలు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీతో నెరవేరిన కల



**కొయ్యలగూడెం రూరల్,మేజర్న్యూస్** : నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని రాజవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు సుధాగాని సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ 2025లో తన కుమార్తె సుదా గాని స్వప్నకు ఎస్జీటీ టీచర్ ఉద్యోగం రావడం తనకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన తెలిపారు. స్వప్న 109వ ర్యాంకు సాధించి ఉన్నత అధికారులు నియామక పత్రాన్ని అందుకోవడంతో తండ్రిగా గర్విస్తున్నానని అన్నారు. స్వప్న మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని ఆమె తెలియజే శారు.

## జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు




**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 2.0 జిఎస్టి సంస్కరణలో భాగంగా జిఎస్టిలో విప్లవత్మకమైన మార్పులను తీసుకువచ్చిన విషయం విధితమే. ప్రజలకు పలు రకాల వస్తువులపై తగ్గిన పన్ను చెల్లింపు లు వివరాలు తెలియజేయుటకు ఈనెల 25వ తేదీ నుండి వచ్చే నెల అక్టోబర్ 18 వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజాపరిషత్ అధికారి కే.కిరణ్ కుమార్ తెలియజేశారు.

## జంగారెడ్డిగూడెంను గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలి



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగా రెడ్డిగూడెం మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ వన్గా అప్ గ్రేడ్ చేయాలని అమరావతి సచివాలయంలో శని వారం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ను కలసి పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు,సీనియర్ టిడిపి నాయకులు పరిమి సత్తిపండు, బొబ్బర రాజ్ పాల్ కుమార్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ పొలిటికల్ సైన్స్ కోర్సు మంజూరు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ హిస్టరీతో పాటు విద్యార్థుల అభ్యర్థన మేరకు బిఎ పొలిటికల్ సైన్స్ని కూడా ఒక మేజర్ కోర్సుగా మంజూరు చేసినట్లు కళాశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుండి సమాచారం అందినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు తెలియజేశారు. కావున బిఎ పొలిటికల్ సైన్స్లో చేరదలుచుకున్న విద్యార్థులు రెండో విడత ప్రవేశాల్లో భాగంగా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరని తెలిపారు. మిగిలిన వివరాలకు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించగలరని తెలియజేశారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు విజయవాడ కార్పొరేషన్‌తో అవగాహన



**విజయవాడ/నర్సాపురం,మేజర్‌న్యూస్:**భారత ప్రభుత్వగృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ – అర్బన్ ద్వారా స్వచ్ఛ సెహర్ జోడి కార్యక్రమం విజయవాడలో శనివారం ప్రారంభించారు.వీటిని స్వచ్ఛ జోడిసిటీస్‌అని పిలుస్తారు.ఈ కార్యక్రమంలో భాగముగా మెంటర్‌సిటీఅయిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు, మెంటీ సిటీఅయిన పుర పాలక సంఘమునకు అవగాహన ఒప్పందం కుదిరింది.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య పాల్గొన్నారు.ఈ ఒప్పందప్రకారం మెంటర్ సిటీ" అయిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కు మున్సిపల్ కమిషనర్,కార్పొరేషన్ మేయర్ లు ప్రాతినిధ్యం వహిస్తారు. "మెంటీ సిటీ" అయిన నరసాపురం పురపాలక సంఘమునకు మునిసిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ లు ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుండి 100 రోజుల కాలానికి చెల్లుబాటు అవుతుంది.

ఈ అవగాహన ద్వారా ఉన్నత స్థాయి పరిశుభ్రతను సాధించిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (మెంటర్ సిటీ) వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా నరసాపురం పురపాలక సంఘం (మెంటీ సిటీ) అధిక స్థాయి స్వచ్ఛతను సాధించడానికి,మద్దతు ఇవ్వడానికి ఒకఅధికారిక భాగస్వామ్యం ఏర్పాటు అవుతుంది. ఈభాగస్వామ్యం నిర్మాణాత్మక సహచరుల అనుభవాలు, జ్ఞాన బదిలీ,సాంకేతిక సహకారం, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, శుభ్రతపౌరుల భాగస్వామ్యంలో వ్యూహాత్మక మద్దతును ప్రోత్సహిస్తుంది. 100 రోజుల వ్యవధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ వారి సూచనలు ప్రకారం నరసాపురం పురపాలక సంఘం (మెంటీ సిటీ) అభివృద్ధిని నిర్ధారించడం జరుగుతుంది.

# లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో కుంకుళ్ళమ్మ



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాలులో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.నిత్యం పూజలు అందుకుంటూ రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శనివారం భక్తులను కనువిందు చేశారు.విష్ణు మహేశ్వరుల తేజస్సుతో ఆకుపచ్చని రంగు చీర ధరించి దర్శనమిస్తుంది.అభయ మరియు వరముద్రలతో అమ్మవారు భక్తులకు కనిపించనుంది.సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన ఆదిపరాశక్తి లలిత త్రిపుర సుందరి అమ్మవారిని భక్తులు మహా మంత్ర అధిష్టాన దేవతగా ఆరాధిస్తారు. ఈ అమ్మవారిని పూజిస్తే ఇంట్లో శాంతి శ్రేయస్సు కలుగుతాయని అపార నమ్మకం అమ్మవారిని పూజించడం వల్ల వివాహానికి సంబంధించిన సమస్యలు తొలగుతాయని పెళ్లికాని వారికి లలితా త్రిపుర సుందరీ కటాక్షంతో వివాహ భాగ్యం తొందరగా ప్రసన్నమవుతుంది.

# నెలమూరులో స్వస్థ్ నారీ శసక్త్ పరివార్ అభియాన్ శిబిరం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నెలమూరు గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో శనివారం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం స్వస్థ్ నారీ శసక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జరిగాయి. పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ వి.అనిల్ కుమార్ ఆలమూరు,డాక్టర్ సత్తి సంతోష్ రెడ్డి, డాక్టర్ టి.కిరణ్మయి పెనుమంట్ర పాల్గొన్నారు.ఈ రెండు శిబిరాల్లో సుమారు 390 మందికి స్క్రీనింగ్, బీపీ షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ తో పాటు, గైన కాలజీ సి.హెచ్.ఓ.డా. వెన్నెల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు చెకప్,సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి,కోయ వెంకట కార్తీక్,పెనుమంట్ర గ్రామ ఉప సర్పంచ్‌భూపతిరాజు శ్రీనివాస రాజు, నెలమూరు సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు, ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి, నాగరాజు రామ్మోహన్ రాజు, కొండేటి నాగరాజు, రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘ అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు,కూటమి నాయకులు, గ్రామ పంచాయతీల సిబ్బంది, హెల్త్ సెంటర్ ల సిబ్బంది, ఏఎన్ఎంలు , అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్దిలో పంచామృత అభిషేకం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో శనివారం ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి విచ్చేసిన భక్తులు,భవాని దీక్ష దారులు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ.1,40,146లు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు ఆలయంలో హనుమద్ హెూమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

# ఘనంగా పెన్నాడ ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ వేడుకలు





**పాలకోడెరు, మేజర్ న్యూస్:** పెన్నాడ భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ నాలుగు సంవత్సరాలలో ఉద్యోగం సాధించడానికి కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. సీనియర్స్ జూనియర్స్ కు మార్గదర్శకంగా నిలిచి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అకాడమిక్ డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు అన్నారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ మురళీ కృష్ణ, హెచ్ ఓ డి లు డాక్టర్ మంగతాయారు, రాగిణి, మనోహర్, వినోద్, రోహిణి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# డాంగే నగర్‌లో వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక డాంగే నగర్‌లోని యూపీ హెచ్ సి ఆరోగ్య కేంద్రంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ సల్మాన్ ఖాన్ స్వస్తినారి సశక్తి పరివార్ అభినాయ్ ఉచిత మెడికల్ క్యాంప్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ,టిడిపి నేత పెనుమర్తి రామ్ కుమార్,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,చిట్టిబోయిన రామ లింగేశ్వర రావు,కొప్పాక శ్రీనివాసరావు,రావూరి కృష్ణ,వివిధ వైద్య విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి 319 మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకొని, మందులు తీసుకున్నారు. రోగులకు వైద్య బృందం స్కానింగ్ నిర్వహించారు.

# కనీసం రెండు విడతల డి.ఏ.అయినా ప్రకటించాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఈ దసరా నాటికి ప్రభుత్వం నుండి బకాయి పడిన నాలుగు విడతల కరువు భత్యం (డి.ఏ.) నుండి కనీసం రెండు విడతల డి.ఏ.అయినా ప్రకటిస్తే బాగుండునని ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురు చూస్తున్నారు, ఈ మేరకు శనివారం ఇక్కడ రాష్ట్ర గ్రామ రెవిన్యూ ఉద్యోగుల సంఘంప్రతినిధులు భూపతిరాజు రవీంద్ర రాజు,ఎం.అప్పల నాయుడు, జిల్లా పెన్షనర్ల సంఘం ప్రతినిధి పాలా ప్రసాద్ తదితరులు వేర్వేరు ప్రకటనలు చేస్తూ ప్రభుత్వం నుండి డి.ఏ. ప్రకటన విడుదల పట్ల తమ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ గత ప్రభుత్వంలో రివర్స్ పిఆర్సి గురించి, ఉద్యోగులకు రావలసిన వేల కోట్ల రూపాయలు బకాయిలు గురించి హామీ ఇచ్చినందున గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతి ఇచ్చి,ఆ ప్రభుత్వం రావడానికి ఉద్యోగులు కృషి చేయడం జరిగిందని వారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులు ఐఆర్ ప్రకటిస్తారని ఎంతో ఆశపడ్డారు.కానీ ఇప్పటివరకు ఐఆర్,సంగతి పక్కన పెడితే కనీసం నాలుగు పెండింగ్ డిఏలు ఉన్న ఇప్పటివరకు సుమారు 20 క్యాబినెట్ సమావేశాలు జరిగితే ప్రతి క్యాబినెట్లో ఉద్యోగులకు సంబంధించి డిఏలు, ఐ ఆర్,పిఆర్సి కమిషన్, పెండింగ్ బకాయిలు గురించి చర్చిస్తారని ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూశారన్నారు.కనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దసరా కానుక ప్రకటించాలని కోరారు.

# చెత్త పై నర్సాపురం కౌన్సిల్లో రగడ





**– జనావాసాల మధ్య వెయ్యొద్దు :**
**అడిదల శ్యామల,దిలీప్,కన్నా వాదన**
**– అసహనం వ్యక్తం చేసి సభను వాయిదా వేసిన**
**చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన శనివారం ప్రారంభమయ్యింది. ఇటీవల పట్టణంలో చెత్తను వే సేందుకు స్థలం లేక మున్సిపల్ అధికారులు ఎవరు చెత్తను వారే కృత్రిమ ఎరువు తయారు చేసుకోవాలని ఆదేశించారు. దళితులు నివాసముండే 28వ వార్డులోని తుంగపాటి వారి దొడ్డిలో చెత్తను వేశారు. దీంతో అక్కడి ప్రజలు వ్యతిరేకించి సబ్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయాల దగ్గర నిరసనవ్యక్తం చేశారు. ఇదే విషయమై కౌన్సిలర్ అడిదల శ్యామల తుంగపాటి వారి దొడ్డిలో చెత్తను వేయరాదని వాదించారు. గతంలో ప్రభుత్వ నిధులతో వేముల దేవి ఈస్ట్, మండవారి గరువులో స్థలాలు కొని పట్టణంలోని చెత్తను వేసేందుకు ప్రయత్నించగా ఆ రెండు చోట్ల ప్రజలు వ్యతిరేకించారు. ఇప్పుడు దళితులు జీవిస్తున్న చోట చెత్తను ఎలా వేస్తారు అని శ్యామల ప్రశ్నించారు. కౌన్సిలర్లు జిల్లెల్ల దిలీప్ కుమార్, కన్నా కూడా ఇదే విషయమై గట్టిగా వాదించారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో పట్టణంలోని చెత్తను వేస్తే అక్కడ ప్రజల అనారోగ్యానికి గురవుతారని దీనిపై చైర్పర్సన్, అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ మాట్లాడుతూ గతంలో గోదావరి గట్టున పట్టణంలోని చెత్తను వేసే వారిని, ఢిల్లీలోని గ్రీన్ ట్రిబ్యునల్ ఆ ప్రాంతంలో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని వేరే చోట వెయ్యాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయమై అడిదల శ్యామల, జిల్లెల్ల దిలీప్ కుమార్,కన్నా,కోటిపల్లి సురేష్ మధ్య సుదీర్ఘంగా వాదో పవాదాలు జరిగాయి. చైర్పర్సన్ శ్రీ వెంకటరమణ ఆ ప్రాంతంలో చెత్తను వెయ్యమని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. పట్టణాని కి చెందిన ఒక కాంట్రాక్టర్ బిల్లులు మంజూరు చేయకపోతే మీ అంతు తేలిస్తామని కమిషనర్ ఇంటికి వెళ్లి బెదిరించారని, ఇలా చేస్తే ఇక్కడ పనిచేసేందుకు ఎవరు వస్తారని, దీనిపై సమాధానం చెప్పాలని కౌన్సిలర్ కావలి రామ సీత చైర్ పర్సన్ ను అడిగారు. మరో కౌన్సిలర్ కేసరి గంగరాజు ఈ విషయంలో కలగజేసుకుని వాదనకు దిగారు. కమిషనర్ను బెదిరించిన, డంపింగ్ యార్డ్ విషయంలో అధికారులు సమాధానం చెప్పాల్సి ఉండగా మీకు మీరే వాదనలకు దిగితే మేము సమాధానం చెప్పొద్దా అంటూ చైర్ పర్సన్ అసహనం వ్యక్తం చేశారు. మీరే వాదన చేసుకుంటే మేమెందుకు సభను వాయిదా వేస్తామని పదినిమిషాల పాటు వాయిదా వేసి వెళ్లిపోయారు. సభ తిరిగి ప్రారంభం కాగానే కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాక్టర్ల మరమ్మతులకు లక్షల రూపాయలు బిల్లులు పెట్టారని, ఎమ్మెల్యే పర్యటించి చేపట్టమని చెప్పిన పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ సమాధానం చెబుతూ ఎమ్మెల్యే చెప్పిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించానని, అయినప్పటికీ పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పక్కనపెట్టి మనమే వాదనలకు దిగటం వల్ల అధికారులు పనులు చేయటం లేదని కౌన్సిలర్ వైకేఎస్ అన్నారు. పలు విషయాలపై వైస్ చైర్మన్‌లు కొత్తపల్లి నాని, కామన నాగిని, తదితరులు మాట్లాడారు. సమావేశం ప్రారంభం నుండి ముగిసే వరకు రగడ కొనసాగుతూనే ఉంది.

# గంగానమ్మను దర్శించుకున్న ఎంపీ మహేష్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలోని అమ్మవారిని శనివారం ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ కలగర వీర్రాజు స్వాగతం పలికారు. ఎంపీ తోపాటు పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, నంబూరి రామచంద్ర రాజు, తదితరులు ఉన్నారు.

– 5 నెలల చిన్నారికి వైద్య సహాయం –

ఎంపీ మహేష్ కుమార్ జంగారెడ్డిగూడెం పర్యటనలో భాగంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ పట్టణానికి చెందిన ఐదు నెలల పాప గొడ్ల శాన్విత గుండెలో రంధ్రం వలన ఆపరేషన్ కు రూ.5 లక్షలు అవుతుందని తెలిపారు. దీనిపై ఎంపీ వెంటనే స్పందించి ఆ చిన్నారి చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు.

# కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి

**– ఎంపీ పుట్టా మహేష్‌కు యాదవ సంఘం నేతల కృతజ్ఞతలు**



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** ద్వారకాతిరుమలలో ఉన్న యాదవ కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేసేందుకు కోటి రూపాయలు విరాళం అందించనున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు జిల్లా యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ద్వారకాతిరుమల లోని యాదవ సంఘం కళ్యాణ మండపంలో జిల్లా యాదవ సంఘం ముఖ్య నేతలతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ప్రత్యేక సమావేశం నిర్వహించి కళ్యాణమండపం అభివృద్ధి పై చర్చించినట్లు జీలుగుమిల్లి మండలం పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏకైక యాదవ కళ్యాణ మండపం ద్వారకాతిరుమల లోనే ఉండడంతో యాదవ కులస్తులు అంతా వివాహాలు చేసుకునేందుకు అనువుగా ఉండేలా కళ్యాణ మండపాన్ని నూతన హంగులతో తీర్చిదిద్దనన్నట్లు ఎంపీ కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముమ్మిడి చింతయ్య, శీలం వెంకటేశ్వరరావు,కాట్రు బాలు, పోలవరం నియోజకవర్గం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కర్రేటి అప్పారావు, చెన్నారావు, జమ్మి కృష్ణ, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలరాజు, శెట్టి మల్ల ఆంజనేయులు పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆక్వా యూనివర్సిటీ ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఎం బృందం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం తలపెట్టిన ఆక్వా యూనివర్సిటీ పనులను పూర్తి చేసి విశ్వవిద్యాలయ కార్యకలాపాలను ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలం కోరారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం సరిపల్లి గ్రామంలో ఆక్వా యూనివర్సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్వా అభివృద్ధికి ఎంతో తోడ్పడే యూనివర్సిటీ నిర్మాణం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు దాటిన పునాది పనులు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. యూనివర్సిటీ నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల మత్స్య కళాశాల విద్యార్థుల తరగతులను రెండేళ్లుగా తుఫాను రక్షిత భవనంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇరుకు గదుల్లో చదువుకోవడం,హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆక్వా యూనివర్సిటీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి యూనివర్సిటీ కార్యకలాపాలు, పరిశోధనలు, విద్యార్థుల తరగతులను అక్కడే నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు,మండల కార్యదర్శి జల్లి రామ్మోహన రావు, గుబ్బల నాగేశ్వరరావు,బొక్క శ్రీనివాసరావు, పిల్లి కామేశ్వరరావు, కవురు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణను శనివారం సాయంత్రం ఆలయ చైర్మన్ ఆలయ చైర్మన్ మీ సాల రామచంద్ర రావు ప్రారంభించినారు. భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న శ్రీ అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ అమ్మవారిని దర్శిస్తున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు సూపర్డెంట్ వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్ విస్తృత భద్రతా తనిఖీలు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** డాగ్ స్క్వాడ్ విస్తృత భద్రతా తనిఖీలను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు ఏ.ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కైకలూరు టౌన్ ఎస్సై వెంకట్ కుమార్ విస్తృత భద్రతా తనిఖీలు టౌన్ పరిధిలో చేపట్టారు. ఈ తనిఖీలు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్,శ్యామలంబ అమ్మ వారి ఆలయం, పరిసర దేవాలయాలు,లాడ్జిలు, సినిమా థియేటర్ ప్రాంతంలో నిర్వహించినారు. రద్దీ ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా కార్యకలాపాలు ఉన్నాయో లేదో జాగ్రత్తగా పరిశీలించారు. ఈ చర్యల ద్వారా ప్రజల భద్రతను బలోపేతం చేయడం, నేరాలను ముందస్తుగానే అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించిన వెంటనే డయల్ 112కు లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి






**ఏలూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్‌లో సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చేసిన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆఫీస్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద,పాత బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద సచివాలయ ఉద్యోగుల వినతి పత్రాలు సమర్పించడం ప్లకార్డుల ప్రదర్శన కార్యక్రమం జరిగింది.సచివాలయం ఉద్యోగులకు డోర్‌టు డోర్ సర్వీస్ విముక్తి తద్వారా వారి ఆత్మగౌరవం కొరకు,ప్రభుత్వం ప్రకటించాల్సిన నేషనల్ ఇంక్రిమెంట్,బెనిఫిట్స్ వెంటనే ప్రకటించాలి, సచివాలయ ఉద్యోగుల జాబ్‌చార్ట్ ప్రకటిస్తూ వారి వారి మాతృ శాఖల్లో విలీనం, పారదర్శకమైన సీనియారిటీ లిస్ట్ ప్రకటన మొదలైన సమస్యల పరిష్కారానికి ఆందోళన చేశారు.

– మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మద్దతు – వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనకు ఏ.పీ. మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సోమయ్య తన మద్దతు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు తమ రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా మున్సిపల్ ఆఫీసు గాంధీ విగ్రహం వద్ద తమ నిరసనను తెలియజేశారు.సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఏలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిపి తమ నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

## కాత్యాయనీ దేవిగా బాలా త్రిపుర సుందరి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వీరంపాలెంలో శనివారం అమ్మవారిని కాత్యాయని రూపంగా అలంకరించి శాస్త్రోక్త విధానంగా విశేష పూజలు జరిపించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ కాత్యాయని అమ్మవారు సుమంగళి స్వరూపమని స్త్రీమూర్తులకు మంగళకరమైన జీవితాన్ని ప్రసాదించే సాత్విక దివ్య శక్తి స్వరూపమని అన్నారు.ఈరోజు జరిగిన నవావరణ పూర్వక శ్రీ చక్రార్చన చండీ హెూమం ఏకాదశ రుద్రాభిషేకం తదితర విశేష కార్యక్రమాలలో పెన్మత్స నరసింహారాజు దంపతులు ఈశ్వరరాజు దంపతులు ప్రముఖ వ్యాపారవేత్త సాంబశివరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని మేధా సరస్వతి అమ్మవారి ఆలయాన్ని విశేషంగా అలంకరిస్తున్నట్లు విచ్చేసే భక్తులకు సరస్వతీ పూజకు ప్రత్యేకంగా గ్యాలరీ, అన్న ప్రసాద వితరణకు ప్రత్యేక గ్యాలరీ, స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రతినిధులు కృష్ణ సందీప్ శశి కుమార్ శర్మ తెలిపారు.

## సబ్సిడీపై రైతులకు ఇచ్చే ఎరువులు సద్వినియోగం చేసుకోవాలి



**-పిఏసిఎస్ అధ్యక్షులు చలసాని జగన్మోహన్ రావు**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** సబ్సిడీపై ప్రభుత్వం ఇచ్చే ఎరువులను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ అధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు అన్నారు. ముదినేపల్లి మండలం చిగురుకోట పిఏసిఎస్ లో రైతులకు జింక్ 12శాతంతో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిష్ ఫీడ్ , రైతు నేస్తం, కర్షకమిత్ర వంటి రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. పిఏసిఎస్ ల ద్వారా రైతులు వ్యవసాయ ఆధారిత, ఆక్వా అవసరాలను పొందాలన్నారు.ఈసర్వసభ్య సమావేశంలో సొసైటీ కార్యదర్శి ఎర్రంశెట్టి శేషమాధవన్, సభ్యులు కుంచే కోటేశ్వరరావు ,బట్రాజు శ్యామలరాజు,కొడాలి కృష్ణ ప్రసాద్,గుత్తికొండ రాంబాబు, సొసైటీ సిబ్బంది విఏఏ గోపాల్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గుదలపై అవగాహన కల్పించాలి : ఎంపీడీవో వై రామకృష్ణ



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వై రామకృష్ణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో బి.అశోక్ మాట్లాడుతూ గృహెూపకరణాలు,నిత్యావసరాలపై ఎంత శాతం జీఎస్టీ తగ్గింది వాటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలపాలని అన్ని వర్గాల వారు ఈ అవకాశాలను సద్వినియోగించుకునేలా గ్రామ సచివాలయ సిబ్బంది తెలియజేయాలన్నారు. అక్టోబర్ 1 వరకు నిర్వహించే స్వచ్ఛత హిసేవ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. అక్టోబర్ 2న పారిశుద్ధ్య పరిరక్షణకు సన్మానం ఉంటుందన్నారు. గ్రామ సీమలో పరిశుభ్రంగా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలు వివరించారు. స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని కొత్త ఇళ్లకు ఇంటి పన్ను కట్టవలసిన వారు తమ గృహాలకు ఇంటి పన్నులు కట్టించుకునేందుకు సచివాలయ సిబ్బంది వస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర లో యన్ త్రోత్సవ్ - 2కే 25



నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో శుక్ర,శనివారాల్లోయన్ త్రోత్సవ్ 2కే 25 నిర్వహించారు.మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి పోస్టర్ పేపర్ ప్రెజంటేషన్, టెక్నికల్ ఈవెంట్స్,రోబో ఎక్స్‌పో,మిస్టర్ మెకానిక్,చెస్ వివిధ నాన్ టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ మెకానికల్ డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ డా.కె.బ్రహ్మరాజు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర కళాసాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కె. వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.యస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీ చంద్, మెకానికల్ డిపార్ట్ మెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్. పి.ఎస్.ఎన్.రాజు, మెకానికల్ డిపార్ట్ మెంట్ హెచ్.ఓ.డి. స్టాఫ్, స్టూడెంట్స్ కో–ఆర్డినేటర్స్ హాజరయ్యారు. ముఖ్య అతిధి డాక్టర్ బ్రహ్మ రాజు,కళాసాల యాజమాన్యం విజేతలకి బహుమతులను ప్రధానం చేశారు.

### నేడు బిజెపి ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి

**– హాజరుకానున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారధి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆధునిక తెలుగు కవిత్వానికి పితామహుడు గుర్రం జాషువా జయంతి వేడుకలు జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి హాజరుకానున్నారని జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు. స్థానిక ఇజ్రాయిల్ పేటలోని బాబు జగ్జీవన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి తోపాటు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు విశిష్ట అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

### ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ సంతకాల సేకరణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల లిస్ట్‌లో జరిగిన అవకతవకలపై దేశ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా 2వ రోజు శనివారం జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు ఆధ్వర్యంలో అగ్రహారం, 10వ డివిజన్‌లో ఎస్‌బిఐ, దొంగల మండపం ,అంబికా సెంటర్ ప్రాంతాల్లో కార్యకర్తలతో పాల్గొని సంతకాలు సేకరించారు. ప్రజలు స్వచంధంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొమ్మన సాంబశివరావు, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, సేవాదళ్ సుబ్బారావు,నాగేంద్ర, సాల్మన్ రాజు, ఆకుల వెంకన్న, రైతులు కెఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేసిన విప్ నాయకర్



**విజయవాడ /నర్సాపురం, మేజర్‌న్యూస్ :** దసరా ఉత్స వాల సందర్భంగా శని వారం విజ యవా డలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికింది.

# నేవీ ఆయుధడిపో నిర్మాణం నిలిపివేయాలి



– ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు రక్షణ కల్పించాలి

– సంఘీభావం తెలిపిన సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ),కాంగ్రెస్ నేతలు

**ఏలూరు,మేజర్ న్యూస్** : జీలుగుమిల్లి మండలం వంక వారి గూడెంలో నిర్మాణం చేపడుతున్న నావీ ఆయుధ డిపోని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి. వెంకటేశ్వరరావు, సిపిఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు ఎస్. రామ్మోహన్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అన్నే వెంకటేశ్వరరావు భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేవీ ఆయుధ డిపోకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్ష వర్గంగా ఏపీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం దుర్గారావు,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం ధారయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూషణం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఐదు గ్రామాలు వంకవారి గూడెం,దాట్లవారిగూడెం,మడకంవారి గూడెం,కొత్త చీమల వారి గూడెం,రమణక్కపేట గ్రామాల మధ్యలో జన నివాసాలు నివాస ఉంటున్న ప్రాంతంలో ఆయుధ డిపో నిర్మాణం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజలు పీసా గ్రామసభల ద్వారా ఏకగ్రీవంగా తిరస్కరించిన నావిక ఆయుధడిపోను నిలిపివేయాలని తక్షణం భూసేకరణ నిలిపివేయాలని కోరారు. అనంతరం తీర్మానాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ప్రవేశపెట్టగా దీనిపై రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలరాణి, ఐ ఎఫ్టియు జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కన్నబాబు,సిఐటియు జిల్లా కార్యదర్శి జే గోపి, ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వర రావు,ఎన్ఎఫ్ ఐ డబల్యూ బి.శ్యామల, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి నాని,బి కేఎంయు జిల్లా నాయకులు ప్రభాకర్ రావు, ఏఐకేఎంఎస్ నాయకులు సుందర్ రావు,రైతు కూలీ సంఘం నాయకులు భాస్కరరావు, రవణక్కపేట గ్రామ నాయకులు తెల్లం శంకరుడు, దాట్లవారిగూడెం గ్రామ నాయకురాలు కారం నాగదుర్గ మాట్లాడారు.ఈ సమావేశం లో గిరిజన సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు ఎస్ రాజశేఖర్, ఎస్. సత్యం, సత్యనారాయణ మరో 20 మంది ప్రజాసంఘాల కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో ఉన్న బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన శక్తి టీం



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఆపరేషన్ త్రేస్‌లో భాగంగా, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. నాగమణి, ఏలూరు శక్తి టీం సభ్యులు గత కొంత కాలంగా బాలుర వసతి గృహంలో ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యుల ఆచూకీ కనుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు.శనివారం పేటలోని బాలుర వసతి గృహంలో తల్లి దండ్రులు, మావయ్య ఇంటి నుండి పారిపోయి, ఆచూకీ తెలియకుండా ఉన్న ఒక బాలుడిని శక్తి టీం సభ్యులు గుర్తించారు.ఎవరో వసతి గృహంలో చేర్చిన ఈ బాలుడు అప్పటి నుండి అక్కడే ఉంటున్నాడు.ఆ బాలుడిని శనివారం డీఎస్పీ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది ,శక్తి టీం సభ్యులు బంధువులను గుర్తించారు. అనంతరం, బాలుడిని అతని కుటుంబ సభ్యులకు దగ్గర చేసి ఆ బాబు యోగక్షేమలు తెలుసుకుని వెళ్లేలా ఏర్పాటు చేసారు. బాలుడి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ వారికి ,శక్తి టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాం

## నేడు గోదావరిలో పంటు నిలుపుదల : తాసిల్దార్ సత్యనారాయణ



**నర్సాపురం, మేజర్ న్యూస్** : ధవలేశ్వరం బ్యారేజీ నుండి గోదావరిలోకి ఎక్కువగా నీటి విడుదల చేసినందున బ్యారేజీ అధికారుల సూచనల మేరకు ఆదివారం ఉదయం నుండి మాధవాయిపాలెం ఫెర్రీలో రాకపోకలు నిలుపుదల చేసినట్లు తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు పంటు నిలుపుదలలో ఉంటుందని, ప్రయాణికులు గమనించి చించినాడ బ్రిడ్జి మీదగా రాకపోకలు కొనసాగించాలని తాసిల్దార్ కోరారు.

# 1న పెన్షన్ల పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి



– సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై ఇంటింటికీ వెళ్లి అవగాహన

– ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్

**ఏలూరు,మేజర్ న్యూస్**: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను అక్టోబర్ 1వ తేదీన పంపిణీ చేసేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం సాయంత్రం సామజిక పెన్షన్ల పంపిణీ,సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్‌పై ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికి అవగాహన కార్యక్రమాలపై ఎంపిడిఓలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన బ్యాంకులకు సెలవు కారణంగా 1వ తేదీన పెన్షన్ల పెంపిణీకి ఎటువంటి ఆటంకం కలగకుండా 29వ తేదీనే పెన్షన్ల సొమ్ము మొత్తాన్ని బ్యాంకుల నుండి తీసుకోవాలన్నారు.అక్టోబర్ నెల పింఛను చెల్లింపులు అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అనివార్య కారణాలు వల్ల ఆరోజు పెన్షన్లు తీసుకొని వారికి సెప్టెంబరు 02 వ తేదీన పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందితో పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు సచివాలయ సిబ్బంది ద్వారా వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే బాధ్యత ఆయా యంపిడివో లుపై ఉందని అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికి అవగాహన కలిగించాలన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏమేరకు ఆదా అవుతున్నదో ఈనెల 29వ తేదీ ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, జిల్లాలోని ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

## పెన్నాడ అగ్రహారం వెలి ఘటనపై అధికారుల విచారణ





**పాలకోడేరు,మేజర్ న్యూస్**: పాలకోడేరు మండలం పెన్నాడ అగ్రహారంలో తామర చెరువు గట్టుపై దాదాపు 50 కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయి కుల పెద్దలపై కొంతమంది కొన్ని న్యూస్ ఛానల్ వారికి 15 కుటుంబాలను వెలివేసారంటూ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చారు. దాని నిమిత్తం తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం దాదాపు 200 మంది గ్రామస్తులు మధ్య తహసిల్దార్ ,పోలీసు అధికారుల సమావేశం జరిగింది. అధికారులు పెద్దలను అక్కడ జరిగిన విషయాలను అడిగి తెలుసుకొని సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వార్డ్ మెంబర్ డ్రైనేజీ నిమిత్తం దాదాపు మూడు లక్షల రూపాయలకు లెక్కలు అడిగినందుకు ఎటువంటి సంబంధం లేని విషయాలతో గ్రామ పెద్దలను అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, జరిగితే ఎవరిని సహించేది లేదంటూ అక్కడికి వచ్చిన మహిళలు మరికొందరు గ్రామ పెద్దలు హెచ్చరించారు.

## న్యాయ సేవలు, పథకాల పై అవగాహన కల్పించాలి

– న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సు




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** : నల్సా 'జాగ్రితి' పథకం (గ్రామీణ స్థాయిలో న్యాయ అవగాహన, సమాచార పారదర్శకత)లో భాగంగా చిట్టవరం గ్రామంలో శనివారం చిరంజీవి కమ్యూనిటీ బిల్డింగ్ నందు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన కార్యక్రమానికి నరసాపురం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అన్ని వర్గాల వారికి అందించే న్యాయ సేవలు, పథకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పసిపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి పోక్సో చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు లోక్ అదాలత్, ఉచిత న్యాయం గురించి వివరించారు.న్యాయ సేవా సంస్థ సభ్యులు సి.హెచ్. దానయ్య నాయుడు, వై.డి. ఫణికర్ మాట్లాడుతూ అందరూ మధ్యవర్తిత్వం పై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ప్రతీ తల్లి తమ ఆడ బిడ్డలకు గుడ్ టచ్ బాడ్ టచ్ , సైబర్ క్రైమ్ గురించి , నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 , లీగల్ ఎయిడ్ సిస్టమ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి కమ్యూనిటీ బిల్డింగ్ అ ధ్యక్షులు చెన్నంసెట్టి నాగు, గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు , జాగృతి యూనిట్ సభ్యులు ఆనంద్ బాబు, శిరీష, పై. ఎల్.వి లు కృష్ణ భగవాన్, వరలక్ష్మి, ప్రతిభ రాజీ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## అగరబత్తి కంపెనీ మహిళలకు శక్తి టీంచే అవగాహన కార్యక్రమం



**ఏలూరు, మేజర్ న్యూస్**:జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఉత్తర్వులు మేరకు ఏలూరు సబ్ డివిజినల్ పోలీస్ అధికారి డి శ్రావణ్ కుమార్ ,శక్తి టీం జిల్లా ఇన్చార్జ్ సిఐ ఎం సుబ్బారావు మహిళా ఎస్సై నాగమణి,శక్తి టీం సిబ్బందితో సత్రంపాడులోని అంబికా దర్బార్ అగరబత్తి కంపెనీ యందు పనిచేయుచున్న మహిళలకు అవగాహన కల్పించారు. అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన నెంబర్స్112, 181,1098 , 1930 ముఖ్యమైన విషయాలని వారికి చెప్పడం విధి నిర్వహణలో గాని డ్యూటీకి వచ్చే సమయంలోగానీ ఏ విధమైన ఇబ్బందులు ఉన్నాయా అనేది అధికారివారిని అడిగి తెలుసుకోవడం తదితర విష యాలపై డీఎస్పీ అవగాహన కల్పించారు.

# ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి సహకారం






**– ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఎగుమతిదారులతో కేంద్ర మంత్రి వర్మ హామీ**

**న్యూఢిల్లీ / భీమవరం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ దేశానికే ఒక గర్వకారణం అని, పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందించడానికి కృషి చేస్తానని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.రాష్ట్ర ఆక్వాకల్చర్ (రొయ్యలు, చేపల పెంపకం) పరిశ్రమకు చెందిన ప్రముఖ ఎగుమతిదారులతో ఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్, జాకరాండా హాల్లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆక్వా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపైన కేంద్ర మంత్రివర్మ ఓపెన్ హౌస్ నిర్వహించి, ఎగుమతిదారులు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై లోతుగా చర్చించారు.ఆక్వా పరిశ్రమను మరింత బలోపేతం చేయడానికి ఎగుమతులను పెంచడానికి,రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తాను కూడా ఒక ఆక్వా రైతుగా ఈ రంగంలో ఉన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పలుమార్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తోపాటు ఇతర కేంద్రమంత్రుల దృష్టికి ఆక్వా పరిశ్రమ సమస్యలను తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.అనంతరం ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తూ కీలక భూమిక పోషిస్తున్న ప్రముఖ ఆంధ్రప్రదేశ్ కు చెందిన పారిశ్రామికవేత్తలను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఘనంగా సత్కరించారు. ఈ ముఖ్యమైన కార్యక్రమంలో అవంతి ఇంద్రకుమార్, దేవి సీ ఫుడ్స్ బ్రహ్మానందం, దేవి ఫిషరీస్ సూర్యనారాయణ,జగదీష్ మెరిన్ ఎక్స్పోర్ట్స్ తోట జగదీష్,ఆనంద సి ఫుడ్ ఎక్స్పోర్ట్స్ ఆనంద జోగిరాజు లతోపాటు పెద్ద సంఖ్యలో ఆక్వా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా మారిన నవరసపురం రోడ్డు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు అధ్వానంగా ఉన్నదని, మరమ్మత్తులు చేయాలని కూటమి నాయకులు ఆందోళన చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అవుతున్న ఈ రోడ్డు వైపు కన్నెత్తి చూడలేదు. మండలంలోని కొత్త నవరసపురం, పాత నవరస పురం, వై వి లంక, వెళ్లే రోడ్డు ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు అవకాశం లేకుండా గోతులు పడింది. వర్షం వస్తే ప్రయాణికుల కష్టాలు వర్ణించలేము. నిత్యం ఈ గ్రామాల నుండి పాలు, కాయగూరలు తదితర వ్యాపారాలు చేసుకునేందుకు పట్టణానికి ఎక్కువమంది వస్తూ ఉంటారు. అలాగే విద్యార్థులు, ఉపాధి నిమిత్త ప్రతిరోజు ఈ రోడ్డు మీదే ఎక్కువమంది ప్రయాణిస్తారు. ఇప్పటివరకు అధికార పార్టీ కనీసం మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రయత్నం కూడా చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# యూరియా కొరత లేదు : ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'



**భీమడోలు,మేజర్ న్యూస్ :** యూరియా కొరత లేదని, కొన్నిచోట్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే సహకార సంఘాల ద్వారా డిమాండ్ మేరకు యూరియాను వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకొని సరఫరా చేసి సమస్యను అధిగమిస్తున్నామని, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి పర్యవేక్షణలో మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆప్కాబ్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభంలో కొంతమేరకు యూరియా ఇబ్బందులు ఏర్పడినప్పటికీ, ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలవలితంగా సమస్య పరిష్కారం జరిగిందన్నారు. తాను చైర్మన్ గా ఉన్న భీమడోలు రైతు సేవా సహకార సంఘ పరిధిలో యూరియా కొరత ఉందని ఆరోపిస్తున్న వారు సమస్యను ఎదుర్కొంటున్న రైతుల వివరాలు తెలియజేస్తే వారికి తక్షణమే సహకార సంఘం ద్వారా యూరియా అంద జేస్తానని హామీ ఇచ్చారు.భీమడోలు బైపాస్ రోడ్డు, జాతీయ రహదారి నుంచి లింగంపాడు వరకు గల రోడ్ మరమ్మత్తుల విషయమై కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లికి వందనం లబ్ధిదారులకు అందవలసిన మొత్తాలు పూర్తిస్థాయిలో ఉండటం లేదని సమస్యను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల పరిషత్ అధ్యక్షులు రామయ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మండల పరిషత్ కు నిధులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు కొన్ని ప్రభుత్వ భవనాలకు ఇతరాలకు మనమతులు మరమ్మతులు చేసేందుకు నిధులను నేరుగా నిధులు మండల పరిషత్ కు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆప్కాబ్ చైర్మన్‌ను కోరారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దిరాజు, కొండబాబు, ఎ.ఎం.సి. చైర్మన్ గిరి పాల్గొన్నారు.

– సమావేశంలో వెలుగు చూసిన ముఖ్య సమస్యలు – శనివారం నిర్వహించిన భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలు వెలుగు చూశాయి. దీనిలో భాగంగా ద్వాక్రా సంఘాలు పొదుపు రూపంలో లక్షలాది రూపాయల నిల్వలను పెంచుతున్నాయన్నారు.సంఘ సభ్యులు అంతర్గత రుణాల రూపంలో రుణాలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, బ్యాంకర్లు అంగీకరించడం లేదు. కానీ నగదు నిల్వలపై వడ్డీ ఇవ్వటం లేదు సరి కదా తిరిగి వాటినే రుణాల రూపంలో అందజేసి బ్యాంకర్లు అధిక వడ్డీలు తీసుకుంటున్నారని పలువురు సభ్యులు ఆరోపించారు.గుండుగొలను సహకార సంఘ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ కొండబాబు తమ ప్రాంతంలో కొన్ని పనులు వర్క్ ఆర్డర్ లేకుండా ప్రారంభించి పనులు పూర్తి చేయడం లేదన్నారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా గతంలో నిర్మించిన ఇళ్లకు బకాయి బిల్లులు చెల్లింపు జరగడం లేదని తెలియ వచ్చింది పల్లె వెలుగు పథకం కింద కోట్లది రూపాయల విలువ గల పనులు మంజూరైనప్పటికీ గత రెండు సంవత్సరాల కాలంగా నిధులు మంజూరు కాకపోవడంతో పనులు జరగటం లేదని అధికారులు అంటున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

**– ఎమ్మెల్సీ నాగబాబుకు ఎమ్మెల్యే బాలరాజు,జనసేన నేత రవికుమార్ వినతి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించేలా కృషి చేయాలని జనసేన అధినాయకులు ఎమ్మెల్సీ నాగబాబును కోరినట్లు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్సీ నాగబాబు ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని ఏడు మండలాల అభివృద్ధికి సంబంధించిన నివేదిక అందించినట్లు రవికుమార్ తెలిపారు.

## గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులుగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియమితులయ్యారు. గిరిజనుల విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషిన్న ఎమ్మెల్యే బాలరాజుకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది.ఈ నియమాకం ద్వారా గిరిజనులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మరింత చేయూతనందించినట్లే నని బాలరాజు పేర్కొన్నారు.గిరిజన అభివృద్ధి కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యే బాలరాజుని నియమించడంపై కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### మహిళలు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** మహిళలు మహారాణులు అటువంటి మహిళలు ముందస్తు అనారోగ్య సమస్యలను తెలుసుకుని వాటి లక్షణాలను గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాలకు పెనుముప్పు తగ్గించవచ్చునని,ఈ శిబిరాలను స్త్రీలు వినియోగించు కోవాలని ఎంపీపీ గంజమాల రామారావు బయ్యనగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన స్వాస్త్ నారి శశక్ పరివార్ శిబిరం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు.మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకి క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు మహిళల్లో సంభవిస్తున్నాయని వాటి లక్షణాలను గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చునని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ మధు తేజ,బిజెపి నాయకులుఆరేటి ఏసుబాబు,బాలం నరేష్, డా.వి. సత్యనారాయణ,డా. ఎం.గీతా రాణి స్త్రీల వైద్య నిపుణురాలు భాగ్యలక్ష్మి , డాక్టర్ .అపూర్వ,ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ .సుబ్రహ్మణ్యం, అంగన్వాడి సూపర్వైజర్ రాణి, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.